09-04-2025
బుధవారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 199 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
జయభేరి

## బెదిరిస్తే.. బెదురుతామా ఏందీ..?

- ట్రంప్ హెచ్చరికలపై ఘాటుగా స్పందించిన చైనా.!



✍ జయభేరి, న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 8:

చైనా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అదనంగా 50శాతం సుంకాలు విధిస్తామన్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులపై చైనా ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ హక్కులు, ప్రయోజనాలను కాపాడుకునేందుకు ప్రతిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. చైనాపై ప్రతీకార సుంకాలు విధించడం ఏకపక్షమని, రెచ్చగొట్టే చర్యలని ఆ దేశ వాణిజ్య మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రతీకార సుంకాలపై తాము సైతం ప్రతీకారంగా సుంకాలను విధించామని.. భవిష్యత్‌లో మరిన్ని సుంకాలు విధిస్తామని స్పష్టం చేసింది.సార్వభౌమత్వం, భద్రత, అభివృద్ధి ప్రయోజనాలను కాపాడుకునేందుకు చైనా ఈ చర్యలు తీసుకుందని తెలిపింది. సాధారణ అంతర్జాతీయ వాణిజ్య క్రమాన్ని కొనసాగించేందుకు ఉద్దేశించిన పూర్తిగా చట్టబద్ధమైన చర్య అని.. చైనాపై సుంకాలు పెంచుతామని అమెరికా బెదిరించడం తప్పు అని పేర్కొంది. ఇది మరోసారి అమెరికా బ్లాక్ మెయిలింగ్ వైఖరిని బహిర్గతం చేసిందని.. దీన్ని చైనా ఎప్పటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. యూఎస్ అదే మార్గంలో వెళ్తే.. చైనా చివరి వరకు పోరాడుతుందని చెప్పింది. ఇంతకీ ట్రంప్ ఏమన్నారంటే..?

...మిగతాది 2 లో




## బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర'

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

✍ జయభేరి, అహ్మదాబాద్ ఏప్రిల్ 8 :

బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మంగళవారం ఆరోపించారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని ఆయన స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ ఆయన వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని కూడా ఆరోపించారు. 'మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోంది' అని ఆయన పేర్కొన్నారు.సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారు' అని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్ర్యోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి.వారు ఒక నాణానికి రెండు వైపుల

...మిగతాది 2 లో










## జంట పేలుళ్ల దోషులకు ఉరిశిక్ష

- ఎన్ఐఏ కోర్టు తీర్పు సమర్థించిన హైకోర్టు..

✍ జయభేరి, రాజమండ్రి, ఏప్రిల్ 8:

హైదరాబాద్ దేశవ్యాప్తంగా సంచలనం రేపిన దిల్ సుఖ్ నగర్ బ్లాస్ట్ కేసులో హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను హైకోర్టు సమర్థించింది. ఉరిశిక్షను రద్దు చేయాలంటూ ఐదుగురు దోషులు దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. నగరంలో విషాదాన్ని నింపిన ఈ జంట పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ పరారీలో ఉండగా, మిగిలిన ఐదుగురు నిందితులకు ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్ష ఖరారు చేసింది. 2013 ఫిబ్రవరి 21న జరిగిన దిల్ సుఖ్ నగర్ జంట బాంబ్ పేలుళ్లు జరిగాయి. ఇండియన్ ముజాహిద్దీన్ సంస్థ చర్యగా గుర్తించింది NIA కోర్టు. ఈ జంట పేలుళ్లో లో 17 మంది మృతి చెందగా, 150 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ కేసులో యాసినన్ బత్కల్ కిలక సూత్రధారిగా గుర్తించారు. ఇప్పటికే ఐదుగురు నిందితులకు NIA స్పెషల్ కోర్టు ఉరిశిక్ష ఖరారు చేసింది.

ఏ1 గా అసదుల్లాహ అక్తర్,
ఏ2 యాసిన్ భక్తల్,
ఏ3 తహసిన్ అక్తర్,
ఏ4 గా జియావుర్ రెహ్మాన్,
ఏ5 గా ఎజాక్ షాయిక్ లను దోషులుగా తేల్చింది.

ఉరిశిక్ష ఖరారు చేసిన ఎన్ఐఏ కోర్టు..

దిల్‌సుఖ్ నగర్‌లో బస్టాప్ వద్ద, టిఫిన్ సెంటర్ వద్ద జరిగిన జంట పేలుళ్ల కేసును NIA దర్యాప్తు చేసింది. అప్పట్లో టిఫిన్ బాక్స్ బాంబు పేల్చారని దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. విచారణ చేపట్టిన ఎన్ఐఏ కోర్టు వీరిని దోషులుగా గుర్తించి 2016 డిసెంబర్ 13న ఉరిశిక్ష విధించాలని తీర్పు వెలువరించింది. దోషులు హైకోర్టులో సవాల్ చేయగా.. వారి అప్పీళ్లపై ఇదివరకే వాదనలు ముగిశాయి. జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధలతో కూడిన బెంచ్ దాదాపు 45

...మిగతాది 2 లో

## అనుముల ఇంటెలిజెన్స్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోంది

- ఎమ్మెల్సీ కవిత



✍ జయభేరి, హైదరాబాద్:

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేసారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో చాలా ప్రమాదముందని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదు... ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కాదు.. అనుముల ఇంటెలిజెన్స్ తో రాష్ట్రానికి ప్రమాదం ఉంది. అనుముల ఇంటెలిజెన్స్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోంది.

...మిగతాది 2 లో




## మత విద్వేషాలతో.. మారణ హోమాలా..?

2 లో

## పీ4ని విస్తృత పరిచేలా పటిష్ట వ్యవస్థ

- ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా 'స్టేట్ లెవెల్ సొసైటీ'
- కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు 'మార్గదర్శి'లను గుర్తించాలి
- పీ4 సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

✍ జయభేరి, అమరావతి, ఏప్రిల్ 8 :



పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన 'జీరోపావర్టీపీ4' కార్యక్రమాన్ని విస్తృత పరిచేలా పటిష్ట వ్యవస్థను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించి 'స్టేట్ లెవెల్ సొసైటీ'ని ఏర్పాటు చేస్తోంది. దీనికి ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా, డిప్యూటీ సీఎం వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. అలాగే సీఈవో, డైరెక్టర్... వారికి అనుసంధానంగా కాల్ సెంటర్, టెక్ టీమ్, ప్రోగ్రాం టీమ్, వింగ్ టీమ్ ఉంటాయి. జిల్లా చాప్టర్‌కు జిల్లా మంత్రి చైర్‌పర్సన్‌గా, నియోజకవర్గ చాప్టర్‌కు ఎమ్మెల్యే చైర్‌పర్సన్‌గా, గ్రామ, వార్డు స్థాయిలో సెక్రటేరియట్ చాప్టర్లకు చైర్‌పర్సన్‌గా పంచాయతీ కార్యదర్శి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు ఉంటారు.

...మిగతాది 2 లో

## వేల ఎకరాల భూకుంభ కోణం ఉంది

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కీలక వ్యాఖ్యలు

✍ జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 8 :

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో భారీ భూకుంభకోణాన్ని బయటపెడతానని హెచ్చరించారు. 400 ఎకరాలు కాదు అని దాని వెనుక వేల ఎకరాల భూకుంభ కోణం ఉందని ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంలో బిజెపి ఎంపి కూడా ఉన్నారని, రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతిలో ఉందని ఎద్దేవా చేశారు.ఒకరు ఢిల్లీ నేతల చెప్పులు మోస్తే, మరొకరు ఢిల్లీకి బ్యాగులు మోస్తున్నారని కెటిఆర్ చురకలంటించారు. కాంగ్రెస్, బిజెపిలకు ఉమ్మడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ధ్వజమెత్తారు. రేవంత్‌ని కాపాడుతోంది కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అని విమర్శలు గుప్పించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బాంబులు తుస్సుమన్నాయని కెటిఆర్ వ్యంగ్యస్త్రాలు సంధించారు. బిజెపి ఇచ్చిన అచ్చే దిన్ వచ్చిందని, ఎన్ డిఎ ప్రభుత్వం ఒకే రోజు హ్యాట్రిక్

...మిగతాది 2 లో



## రేవంత్ రెడ్డి.. కేటీఆర్ జాన్ జబ్బలు

3 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర'

వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయి' అని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. ఆయన ఏదైనా సలహా తీసుకోవలసి వస్తే స్వయంగా పటేల్‌జీ ఇంటికి వెళుతుండేవారు. పటేల్‌జీ సౌకర్యార్థం సిడబ్ల్యుసి సమావేశాలను ఆయన నివాసంలో నిర్వహించారు' అని ఖర్గే తెలియజేశారు. పటేల్ సిద్ధాంతం ఆర్‌ఎస్‌ఎస్ భావాలకు విరుద్ధమైనదని, ఆయన ఆ సంస్థను నిషేధించారు కూడా అని ఖర్గే స్పష్టం చేశారు. 'ఇప్పుడు ఆ సంస్థ వ్యక్తులు సర్దార్ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం' అని ఖర్గే పేర్కొన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. 'కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదు' అని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా చెప్పారని ఖర్గే గుర్తు చేశారు. 'రాజ్యాంగ రూపకల్పన జరిగినప్పుడు గాంధీజీని, పండిత్ నెహ్రూను, డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్‌ను ఆర్‌ఎస్‌ఎస్ తీవ్రంగా విమర్శించింది. వారు రామ్‌లీలా మైదాన్‌లో రాజ్యాంగం, ఆ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాజ్యాంగానికి మనువాది లక్షాలు స్ఫూర్తి కాదని కూడా వారు అన్నారు' అని ఖర్గే ఆరోపించారు. గాంధీ, బాబా సాహెబ్ విగ్రహాలను పార్లమెంట్ ప్రాంగణంలో నుంచి తొలగించి, ఒక మూలన పెట్టడం ద్వారా మోదీ ప్రభుత్వం వారిని అవమానించిందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను కాంగ్రెస్ గౌరవిస్తుంటుందని, దానిని ఎలా రక్షించాలో పార్టీకి తెలుసునని ఖర్గే స్పష్టం చేశారు. గాంధీతో సంబంధం ఉన్న సంస్థలను బిజెపి, సంఘ్ పరివార్ వ్యక్తులు స్వాధీనం చేసుకుని, వాటిని ఆయన సైద్ధాంతిక ప్రత్యర్థులకు అప్పగిస్తున్నట్లు కూడా ఖర్గే ఆరోపించారు.

## బెదిరిస్తే.. బెదురుతామా ఏందీ..?

డొనాల్డ్ ట్రంప్ సోమవారం చేసిన వ్యాఖ్యలపై చైనా మంత్రిత్వశాఖ ఈ వ్యాఖ్యలు చేసింది. ట్రంప్ చైనాపై అదనంగా సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. అమెరికా ప్రకటించిన ప్రతీకార సుంకాలపై చైనా 34శాతం సుంకాలను ప్రకటించింది. అయితే, దీనిపై ట్రంప్ సోమవారం ఘాటుగా స్పందించారు. ఏప్రిల్ 8 నాటికి చైనా ప్రకటించిన సుంకాలను వెనక్కి తీసుకోవాలని హుకూం జారీ చేశారు. లేకపోతే 50శాతం సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. కొత్త సుంకాలు 9వ తేదీ నుంచి అమలులోకి వస్తాయని ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా స్పష్టం చేశారు. దాంతో పాటు చైనాతో జరుపనున్న అన్ని చర్చలు సైతం రద్దవుతాయని స్పష్టం చేశారు.వాస్తవానికి, ఈ నెల 2న భారత్‌పై 26శాతం ప్రతీకార సుంకాలను విధిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించారు. వియత్నాంపై 46శాతం, చైనాపై 34శాతం, తైవాన్‌పై 32శాతం, దక్షిణ కొరియాపై 25శాతం, జపాన్‌పై 24శాతం, యూరోపియన్ యూనియన్‌పై 20శాతం సుంకాలు విధిస్తున్నట్లు తెలిపారు. ఆయా దేశాలపై అమెరికాపై ఎక్కువ సుంకాలు విధిస్తున్నాయని.. అందుకే ఆయా దేశాలపై ప్రతీకార సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. దాంతో భారత్ సహా అనేక దేశాల్లో ద్రవ్యోల్బణం, మాంద్యం భయాలు పెరిగాయి. ట్రంప్ సుంకాలను సద్వినియోగం చేసుకుంటూ.. రాబోయే కాలంలో ప్రపంచ మార్కెట్‌కు ప్రత్యామ్నాయ చాంపియన్‌గా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ రక్షకుడిగా నిలవాలని చైనా ఆలోచిస్తున్నది. ప్రపంచ దేశాల శ్రేయస్సు తనపైనే ఆధారపడి ఉందనే సందేశాన్ని పంపాలనుకుంటున్నది. అమెరికాతో పోలిస్తే చైనా సైతం స్థిరమైన ఆర్థిక భాగస్వామిగా ప్రపంచ దేశాలకు చూపించాలనుకుంటున్నది.ఈ క్రమంలో ట్రంప్ సుంకాల విషయంలో యూఎస్‌తో చైనా ఢీ అంటే ఢీ అంటున్నది. అమెరికా బెదిరింపులకు తాము భయపడమని.. ఈ తరహా, ఒత్తిడి, బెదిరంపులు మంచిది కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం ప్రతినిధి లియు పెంగ్యుని మీడియా ట్రంప్ డెడ్‌లపై ప్రశ్నించింది. దీనికి పెంగ్యు స్పందిస్తూ.. ట్రంప్ టారిఫ్ ఒత్తిడి, బెదిరింపులకు లొంగబోమని.. చైనా మెరుగైన సంబంధాలు కొనసాగించాలంటే ఒత్తిడి, బెదిరింపులకు సరికావన్నారు. చైనా తన చట్టబద్ధమైన హక్కులతో పాటు ప్రయోజనాలను కాపాడుకుంటుందన్నారు.

## జంట పేలుళ్ల దోషులకు ఉరిశిక్ష

రోజులపాటు సుదీర్ఘంగా విచారణ చేపట్టింది. ఎన్ఐఏ కోర్టు విధించిన మరణశిక్ష తీర్పును నేడు హైకోర్టు సమర్థించింది. దోషులు చేసుకున్న అప్పీళ్లను హైకోర్టు కొట్టివేసింది.

**ఎన్ఐఏ కోర్టు తీర్పు సమర్థించిన హైకోర్టు..**

ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్ష ఖరారు చేసిన నిందితుల్లో యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. ఉరిశిక్ష వేయడానికి ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. అయితే తమకు విధించిన ఉరిశిక్షను రద్దు చేయాలని ఐదుగురు నిందితులు దాఖలు చేసుకున్న అప్పీళ్లను తిరస్కరించింది. 2013 ఫిబ్రవరి 21న సాయంత్రం మొదట స్వాతి టిఫిన్స్ వద్ద బాంబు పేలింది. ఏం జరిగిందోనని జనాలు అర్థం చేసుకునేలోపే బస్టాప్ వద్ద బస్ షెల్టర్ వద్ద మరో బాంబు పేలడం అప్పట్లో సంచలనమే. ఆ పేలుళ్లలో గాయపడి అక్కడికక్కడే చనిపోయిన వారు కొందరు, హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరికొందరు చనిపోయారు. కొందరు ఇప్పటికీ మంచానికి పరిమితమై సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఉద్యోగం చేసే వ్యక్తి చనిపోతే, మంచాన పడితే ఆ కుటుంబం బాధ వర్ణనాతీతం. దోషులకు మరణశిక్ష విధించాలని బాధితుల కుటుంబాలతో పాటు రాష్ట్ర ప్రజలు సైతం ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. వాస్తవానికి ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాదులు సాయిబాబా టెంపుల్ వద్ద బాంబు పెట్టాలనుకున్నారు. కానీ వీలుకాకపోవడంతో రద్దీగా ఉన్న టిఫిన్ సెంటర్ వద్ద ఒకటి, బస్ షెల్టర్ లో మరో బాంబును అమర్చి పేల్చడంతో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

## రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోంది

అనుముల ఇంటెలిజెన్స్ పక్కకు జరిగితే తప్పా రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలు వెబ్ సైట్ లో పెట్టాము. మరి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఆ ధైర్యం లేదు ? 2011లో యూపీఏ హయాంలో దేశంలో కులగణన చేసినా ఇప్పటికీ వివరాలు వెల్లడించలేదు తెలంగాణలో చేసిన కులగణన వివరాలను వెల్లడించలేదు. బీసీ కులగణన చేయబోమని బీజేపీ స్పష్టం చేసింది కాబట్టి ఆ పార్టీపై ఒత్తిడి చేయాలి. కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంతో మేము కూడా కలిసి వస్తాం. కానీ కాంగ్రెస్ లాగా ఢిల్లీలో దొంగ దీక్షలు చేయము. అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధికంగా దీక్షలు కూర్చుందాం. చట్టసభలు బిల్లులు ఆమోదించి నాలుగు వారాలైంది. ప్రస్తుతం ఆ బిల్లుల స్థితి ఏమిటో ప్రభుత్వం చెప్పాలి. గవర్నర్ వద్దనే పెండింగ్ లో ఉన్నాయా... లేదా రాష్ట్రపతికి పంపించారా ? బిల్లులు ఆమోదం పొందిన తర్వాత అన్ని పార్టీలను ప్రధాని వద్దకు తీసుకెళ్తామని సీఎం అన్నారు. కానీ ఇప్పటి వరకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి వెళ్లలేదు. బీజేపీతో సీఎం రేవంత్ రెడ్డికి లాలూచి లేకుంటే ప్రధాని అపాయింట్ మెంట్ లభించేది. బీజేపీని కాపాడడానికి కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదని అన్నారు.

దానికి బదులు ఢిల్లీలో తుఫేల్ ధర్నా చేశారు. ధర్నాకు రాహుల్ గాంధీ వస్తారని ఊదరగొట్టారు కానీ చివరికి ఆయన రాలేదు. ఢిల్లీలో కూడా ముఖ్యమంత్రి తెలుగులో మాట్లాడారు. ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తేవాలంటే వాళ్లకు అర్థమయ్యే భాషలో మాటల్లో మాట్లాడాలి. కులగణన అధ్యయనం పూర్తి చేసే వరకు మనం మాట్లాడవద్దని స్వతంత్ర అధ్యయన సంస్థ హెచ్చరిక చెబుతోంది, మీరెవరు మాకు హెచ్చరిక చేయడానికి. చిత్తశుద్ధి ఉంటే కులగణన నివేదికను అసెంబ్లీలో పెట్టండి. ఏప్రిల్ 11లోగా పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేయాలని అన్నారు. దేశంలో తరతరాలుగా వెనుకబడ్డ జాతులకు న్యాయం జరగాలని కాంక్షించిన వ్యక్తి పూలే. పూలే తనకు గురువు అని అంబేద్కర్ చెప్పారు. మహిళల కోసం పాఠశాలలను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి పూలే. కులవివక్షకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాటం చేశారు. అసెంబ్లీలో పూలే విగ్రహం పెడితే సమాజం స్ఫూర్తి పొందుతుంది. ఎన్ని అడ్డంకులు ఎదురైనా విగ్రహం కోసం పోరాటం చేస్తామని అన్నారు.

# మత విద్వేషాలతో.. మారణ హోమాలా..?

ప్రజాస్వామ్యపు నీతి నియమాలు అటకెక్కినట్టేనా..!? కులమతాలు విసర్జించే మలమూత్రాలు అని తెలియదా...!?




✍ జయభేరి, హైదరాబాద్ :

ప్రపంచం ఒకవైపు ఆర్థిక భారంతో కుదిలైపోతుంటే మరోవైపు ఆసియా ఖండంలోని భారతదేశం లోని వివిధ రాష్ట్రాల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఆకాశాలంటుతున్నాయి.. విధి విచిత్రమో మనుషులు మారుతున్నారో ఏమో తెలియదు కానీ మతాల మధ్య చిచ్చుపెట్టే మత విద్వేషకారులు సోషల్ మీడియాలో తప్పుడు రాతలు రాస్తున్నారు. చదువుకున్న చదువు సంస్కారం అన్ని మరిచిపోయి, మతం అనే మత్తుమందుకు అలవాటు పడి యువత చిత్తయిపోతుంది. మొన్నటికి మొన్న పాస్టర్ ప్రవీణ్ పగడాల చనిపోతే వెకిలి చేష్టలతో సోషల్ మీడియాలో ఒక మహిళ చేసిన వీడియో సర్వత్ర విమర్శలకు దారి తీసింది.. అలాగే మరొకరు పిచ్చిగా తాగి యాక్సిడెంట్ చేశారు. ఒక్కసారి వచ్చాడు అని స్టేట్మెంట్ ఇచ్చి రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొట్టారు.. ఇది సమంజసమేనా!?

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత విద్వేషాలకు పునాది పోసేలా పాలకులు కూడా తమ వంతు పాత్రను పోషిస్తున్నార..?**

పేరుకే లా అండ్ ఆర్డర్ అన్నట్టుగా విచారణ చేపడుతున్నరా ? ఆయా సోషల్ మీడియాలో వచ్చిన వాస్తవాలు పోలీసుల కంటే ముందుగానే వస్తున్నాయి.. అంటే నిమ్మకు నీరెత్తినట్టు పాలను కొనసాగుతుందా? అధికారం ఎవరి వైపు ఉంటే వాళ్లకే భక్తులుగా మారాలా? కులమతాలు విసర్జించే మలమూత్రాలు అని చెప్పిన మాట ఈ సమాజానికి యువతరానికి ఎందుకు అర్థం కావడం లేదు. విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో ప్రజలు రాస్తున్నారు. ఇంకోవైపు ప్రవచనా కారుల పేరుతో తమకి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడిస్తున్న ఆయా మీడియా ఛానల్లు కూడా ప్రధాన పాత్రను పోషిస్తూ మతవిద్వేషాలకి బీజం వేస్తున్నారు... అలాంటి వాళ్లను మతం మీద ఎందుకు మాట్లాడిస్తున్నారు? వారి విజ్ఞతకే వదిలేయాలి.

**శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఒకవైపు కాలం పరిగెడుతుంటే ఇంకోవైపు మూఢనమ్మకాలతో మత విద్వేషాలతో రగిలిపోయే యువత ఆలోచనలు పెడదారి పడుతున్నాయి... ఈ దేశం ఏమైపోతే నాకేంటి నేను నా పిల్లలు నా కుటుంబం బాగుంటే చాలు అనుకునే యువతరం రోజురోజుకు ఎక్కువైపోతుంది... ఎవరి పండుగలు వస్తే వాళ్లు గంభీరంగా చేసే సాంస్కృతికి బీజం పడుతోంది.... అంతెందుకు మసీదులపై చర్చిలపై జై శ్రీరామ్ అంటూ చేసే వ్యాఖ్యలు ఎలా చూడాలి.... ఇవన్నీ సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంటే ప్రజలు ఆగ్రహంతో ఒకరినొకరు తిట్టుకుంటూ ఊగిపోతున్నారు.... ఓ ప్రజా ప్రతినిధి కి ఆరోగ్యం కొద్దిగా క్షేనించిందంటే ప్రధానమంత్రి దగ్గర నుంచి ఆయా రాష్ట్రాల ముఖ్య మంత్రి వరకు ఆరా తీసి యోగక్షేమాలు అడిగి తమ సానుభూతిని తెలియజేసే సంస్కృతి ఉన్న ఈ తెలుగు రాష్ట్రాల్లో, ఒక ఒక మనిషి చనిపోతే కనీసం తన కుటుంబానికి పరామర్శ చేయడం మరిచిపోయారు... జంతువులు చనిపోతే సాటి జంతువులు సానుభూతి తెలియజేసే నేటి సమాజంలో ఒక మనిషి చచ్చిపోతే వీడు ఏ కులం వాడు, వీడు ఏ మతం వాడు అంటూ చీదరించుకునే సమాజం పురుడు పోసుకుంటుంది... ఒకప్పుడు దేశ స్వాతంత్రం కోసం వందేమాతరం జై భారత మాత అన్న పదాలు ఇప్పుడు ఆ పార్టీకే అంకితమైనట్టుగా యువతను తప్పదో పట్టిస్తున్నాయి.... ధర్మానికి ఆపద ఏదో వచ్చినట్టు ధర్మాన్ని కాపాడడానికి వాళ్లే ఉన్నట్టు చేసే క్రియలు ఎంతటి దుర్మార్గానికైనా తెర లేపుతున్నాయి..నిజానికి ఎవరి పని వాళ్లు సక్రమంగా చేస్తే ధర్మం నాలుగు పాదాల మీద నడుస్తుంది అని ఎందుకు ప్రవచనా కారులు వాళ్ళకి చెప్పడం లేదు... భారతదేశమంటే సర్వసత్తాక దేశంగా, గణతంత్ర దేశంగా లౌకిక దేశంగా సార్వభౌమాధికారాన్ని కలిగిన దేశంగా ఉందని ఈ సమాజానికి మత పిశాసులకి అర్థం కాదా.... నిజానికి మతం అనే ఒక సున్నితమైన**



✍ కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత
గాయకులు, సామాజిక ఉద్యమకారులు

**పదం మనిషి వ్యక్తిగత జీవితం మీద ఎక్కువగా చూపుతుంది. మతం తలకెక్కిన తర్వాత మనిషిని కంట్రోల్ చేస్తూ ఎంతటి ఘోర తప్పిదానికైనా దారి చూపెడుతుంది... మూఢనమ్మకాలు వంటివి వంటి నిండా రక్తంలో ఇమిడి డిపోతున్నాయి... ఇలా నైతిక సిద్ధాంతాన్ని మరిచిపోయి మానవా రన్యం లో జంతువుల ప్రవర్తిస్తున్నారు..**

ఒకవైపు రాజకీయ పార్టీలు మతం ముసుగులో రాజ్యాధికారం దక్కించుకొని ప్రజాస్వామ్యాన్ని మొత్తం ఒకే జెండా కింద దాచిపెడతామంటూ హిందూయిజానికి అడ్డొస్తే అడ్డంగా నరికేస్తామంటూ చెప్పడం జంతువుల మాట్లాడడం? ఏ సంస్కృతి నేర్పింది? ఏ సమాజం నేర్పుతుంది..? రాజకీయ పార్టీల అవసరాల కోసం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం యువతను తప్పుదోవ పట్టిస్తున్నారు.. అంతేకాదు తమ మతాన్ని ఎవరేమైనా కామెంట్ చేస్తే వారిని మానసికంగా చంపే దాకా సోషల్ మీడియాలో తిట్టిపోసే ఒక గుంపును కూడా తయారు చేసుకుంటున్నారు... ఇదా స్వతంత్ర భారత దేశం.... ఇందుకేనా స్వతంత్రం కోసం త్యాగదనులు తమ ప్రాణాలను అర్పించి వందేమాతరం అంటూ ఈ దేశానికి స్వాతంత్రం ఇచ్చింది.. అదే వందేమాతరం ఇప్పుడు ఒక పార్టీకి కొమ్ము కాయాలా? జై భారతమాత అంటే వాడు హిందువా? లేకపోతే కాదా? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి... రౌడీలాగా కెమెరాల ముందు మాట్లాడే వారిని ఎందుకు పోలీస్ శాఖ వారిని పట్టించుకోవడం లేదు.. పోలీసులు సోషల్ మీడియాపై దృష్టి సారించి ఎవరైతే మతవిద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తారో వారిపై నాన్ బెలబుల్ వారంటీ ఇష్యూను ఎందుకు చేయదు? భారతదేశంలో అలజడలు సృష్టించేందుకు శత్రువులు రానక్కర లేకుండా ఇక్కడి వాళ్ళు ఇక్కడనే మతం కులం పేరుతో కుమ్ములాడుకోవడం కంటే ఎక్కువ ఏం సాధించింది. దాస్య శృంక లాలను చేదించి బానిస సంకెళ్ల నుంచి విముక్తుల్ని చేసిన ఆనాటి పదం వందేమాతరం.. ఈ నాటికి ఓ మతానికి అంట గట్టి వందేమాతరం అన్న సూత్రాన్ని మలినం చేయడం లేదా.... !? ముమ్మాటికి వందేమాతరం అనే పదం ప్రతి భారతీయుడు పలకాల్సిందే... జై భారత మాత అంటూ ప్రతి యువత తమ తల్లిదండ్రులను దైవం కంటే మిన్నగా చూసుకోవాల్సిందే.... తల్లిదండ్రులను ప్రేమించలేని వాడు వారికి ఇంత కూడు పెట్టని వాడు, జై భరతమాత అంటే సరిపోతుందా? రాజకీయ పార్టీలకి వత్తాసు పలుకుతూ నీతి సూత్రాలను హితబోధలను చదువుకున్న చదువును పక్కనపెట్టి, ఈనాటి యువతరం విషసంస్కృతికి అలవాటు పడుతున్నారు.. భగవంతుడు ఏ రూపంలో ఉన్న సర్వ మానవాళి శ్రేయస్సునే కోరుకుంటారు.... ఏ పూజ చేసిన, ఏ ప్రార్థన చేసినా ఏ నమాజ్ చేసినా ఒకరికొకరు సౌఖ్యంగా ఉండాలని కోరుకుంటారు. అంతేకానీ నువ్వు ఇలానే పలుకు? నువ్వు ఇలానే చెయ్యి!? అంటూ ఒకరిపై ఒకరు దాడి చేసే జంతువుల ప్రవర్తించే ఈ ప్రవర్తన ఇకనైనా మానుకోవాలి! ప్రజాస్వామ్యంలో భారత దేశం అగ్రగామిగా నిలిస్తు మంచి పేరు చరిత్రలో కనుమరుగైపోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైన ఉంది. సర్వేజనా సుఖినోభవంతు అని హిందూ పురాణ గ్రంథాలు ఘోషించడం లేదా? సర్వ మత మానవాళిని కోరుకోవడం బాధ్యత కాదా? నరుకోవడం చంపుకోవడం కొట్టడం దాడి చేయడం జంతువులమైతే కాదుగా?

## వేల ఎకరాల భూకుంభకోణం ఉంది

సాధించిందని దుయ్యబట్టారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం ఎల్‌పిజి సిలిండర్ల ధరను రూ.50 పెంచడంతో పాటు పెట్రోల్, డీజిల్ కు అదనంగా రెండు రూపాయల ఎక్సైజ్ సుంకాన్ని విధించిందని కెటిఆర్ ధ్వజమెత్తారు. స్టాక్ మార్కెట్ లో ఒక్క రోజులోనే 19 లక్షల కోట్ల సంపద ఆవిరైపోయిందని మండిపడ్డారు. ఇది అచ్చే దిన్ నుంచి హామీనా?, మేక్ ఇన్ ఇండియా నినాదామా ? అని మోడీ ప్రభుత్వంపై కెటిఆర్ విరుచుకపడ్డారు...

## పీ4ని విస్తృత పరిచేలా పటిష్ట వ్యవస్థ

రాష్ట్ర స్థాయి సొసైటీ ఏర్పాటు, పీ4 పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రతి జిల్లా కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేలు మార్గదర్శిలను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని చెప్పారు. దాతలు ఎవరెవరు ఎంత మొత్తం ఇచ్చారు... ఇంకెంత సాయం 'బంగారు కుటుంబాలు'కు అవసరం అవుతుంది వంటి విషయాలు అన్నీ వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో పారదర్శకంగా ఉంటుందని, పీ4పై విశ్వాసం మరింత పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**5 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం :**

ఆగస్ట్ 15 కల్లా 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మార్గదర్శి, బంగారు కుటుంబాల నమోదు చేపడుతున్నట్టు సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం మిలాప్, డొనేట్‌కార్ట్, రంగ్‌దే సంస్థలు ప్లేయర్లుగా పీ4లో భాగస్వాములు అవుతున్నాయని తెలిపారు. దాతలు కుటుంబాలను, మండలాలను, గ్రామాలను కూడా దత్తత తీసుకోవడంతో పాటు, నిధులు సమకూర్చేలా పీ4 రూపకల్పన చేశామన్నారు. దాతలు తాము ఎవరికి ఆర్థికంగా సాయం చేయాలి అనుకుంటున్నారో... ఆన్ లైన్ ద్వారా కూడా వారికి సాయం అందించే అవకాశాన్ని కల్పించామన్నారు. దాతలు ముందుగా పీ4 ప్లాట్ ఫామ్ ద్వారా లాగిన్ అవ్వడంతో ప్రక్రియ ప్రారంభమవుందని చెప్పారు. ఆగస్ట్ నాటికి ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేసి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను నిర్దేశించారు. వచ్చే ఉగాది నాటికల్లా పీ4 కార్యక్రమం ద్వారా ఏడాది కాలంలో ఏం సాధించామనే దానిపై వార్షిక ప్రగతి నివేదిక విడుదల చేయాలని స్పష్టం చేశారు.

## రేవంత్ రెడ్డి.. కేటీఆర్ జాన్ జబ్బలు

- ఇద్దరూ కలిసే రాష్ట్రాన్ని దోచు కుంటున్నారు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

✍ జయభేరి, హైదరాబాద్:

కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతున్నదే రేవంత్ రెడ్డి. చెన్నై డీలిమిటేషన్ మీటింగ్ కు ఇద్దరూ కలిసే వెళ్లారు. హైదరాబాద్ లో త్వరలో జరగబోయే మీటింగ్ ను ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నరు. ఆ ఇద్దరూ కలిసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలతో ఓటేయించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరూ కలిసే మజ్లిస్ ను గెలిపించేందుకు సిద్ధమయ్యారు. గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్ ను కాపాడేందుకే కేటీఆర్ బీఆర్ఎస్ ను బరిలో దించలేదు, తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మారలేదు. ఇద్దరూ ఏకమై బీజేపీని దెబ్బతీసేందుకు మళ్లీ కుట్రలు చేస్తున్నరు. హెచ్ సీయూ భూములపై దమ్ముంటే సీబీఐ విచారణకు సిద్ధమా, రేవంత్ రెడ్డిని కాపాడేందుకు కేంద్రంలో ఉన్నది కేసీఆర్ రేవంత్ సర్కార్ కాదు, భూదందా, అవినీతి పరులపై ఉక్కుపాదం మోపే మోదీ సర్కార్ కొనసాగుతోంది సీబీఐ విచారణకు సిద్ధమైతే హెచ్ సీయూ భూ కుట్రదారుల భాగోతాన్ని బట్టబయలు చేస్తాం.

తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య అపవిత్ర పొత్తులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జాన్ జబ్బలు ప్రాణ మిత్రులు, గా మారారు. అందులో భాగంగానే బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాల కేసుల్లో కేసీఆర్ కుటుంబం అరెస్ట్ కాకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వమే ఆ కేసులను నీరుగారుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి, విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలు, ధరణి భూముల కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈరేస్, ఫాంహౌజ్ డ్రగ్స్ కేసు వంటి వాటిలో కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే మొదట్లో మాట్లాడారు. కానీ కేటీఆర్ తో కుమ్మక్కైన తరువాత ఆ కేసులను నీరుగార్చేందుకు ప్రయత్నిస్తుండటం సిగ్గు చేటు, అందుకు ప్రతిఫలంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో కలిసి భూముల దోపిడీకి, అవినీతికి కేటీఆర్ సహకరిస్తు



న్నారు. 6 గ్యారంటీలతోపాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో, బయట నిలదీయకుండా ఉత్తుత్తి డ్రామాలాడుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ హెచ్ సీయూ, భూములను తెగనమ్మడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తుంటే.. పైకి గొడవ చేసినట్లు నటిస్తున్నా లోలోపల ఆయనకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. వారికి ఎవరు సహకరిస్తున్నారనే విషయాలన్నీ బయటకు వస్తాయి. మరి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ దమ్ముందా? అట్లాగే హెచ్ సీయూ భూముల వ్యవహారంపై సీబీఐ విచారణకు డిమాండ్ చేసే దమ్ము బీఆర్ఎస్ కు ఉందా తేల్చుకోవాలి.

# మానసిక బలమే ఎదుగుదలకు తొలిమెట్టు

- భధిర విద్యార్థులను అభినందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**జయభేరి, కొండమల్లేపల్లి :**




కొండమల్లేపల్లి మండల పరిధిలోని సోలిడార్ తెలంగాణ భధిర విద్యార్థులు గత నెల 28న కేరళలోని త్రివేంద్రంలో నిర్వహించిన జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్నారు. మూగ, చవిటి విద్యార్థులకు జాతీయస్థాయిలో కేరళలో నిర్వహించిన పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున కొండమల్లేపల్లి మండలంలోని సోలిడార్ తెలంగాణ బదిరుల పాఠశాల తరపున కొంతమంది విద్యార్థులు పాల్గొన్నారు. జావలిన్ త్రో ,100 మీటర్ల పరుగు పందెం ,లాంగ్ పుట్ షార్ట్ పుట్ వంటి క్రీడలలో ప్రతిభ కనబరిచి బహుమతులను గెలుపొందారు. అక్కడి కలెక్టర్ విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లను, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తరపున బహుమతులు తెచ్చిన విద్యార్థులతో పాఠశాల నిర్వాహకులు దార్ల భాస్కర్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి చెవిటి మూగ విద్యార్థుల అయినప్పటికీ చక్కటి ప్రతిభ కనబరిచి అవార్డులు తేవడం అభినందనీయమన్నారు .గెలుపుకు అంగవైకల్యం అడ్డు రాదని బుద్ధి బలమే గొప్పదని ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. విద్యార్థులకు ప్రోత్సాహకంగా 20వేల రూపాయలను ఈ సందర్భంగా అందజేశారు. తాను ఎల్లవేళలా మీకు తోడుగా ఉంటానని ఈ సందర్భంగా సూచించారు. పాఠశాల నిర్వాహకుడు దార్ల భాస్కర్ మాట్లాడుతూ మా విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలలో, ఆటపాటలలో శిక్షణనిస్తూ తమదైన శైలిలో ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ కుమార్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి

- ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి అని ఆయన అన్నారు. 27న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఉప్పల్ వ్యాప్తంగా గులాబీ జెండా ఎగరేయాలి అని ఆయన కోరారు.రేవంత్ రెడ్డి పాలన పెయిల్ అయింది.. హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండు, భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడు. మూగ జీవాలు రేవంత్ రెడ్డిని క్షమించవు అని ఆయన అన్నారు.రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండు అని ఆయన తెలిపారు.వానకాలం రైతుబందు ఎగొట్టిన డబ్బులు 13 వేల కోట్లు.. రుణమాఫీ చేసింది 14 వేల కోట్లు అంటే రైతుబందు ఎగొట్టి రుణ మాఫీ సగం చేసిండు అని ఆయన అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల BRS పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున రావాలి అని ఆయన అన్నారు.

## ప్రాణం తీసిన ఈత సరదా

- చెరువులో దిగి వ్యక్తి మృతి.. శామీర్ పేట చెరువు వద్ద ఘటన

**జయభేరి, ఏప్రిల్ 8:**

మద్యం సేవించి ఈతకు వెళ్లిన ముగ్గురు వ్యక్తులు గల్లంతవగా అందులో ఇద్దరు మృతిచెందారు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా శామీర్ పేట పెద్ద చెరువు వద్ద చోటు చేసుకుంది. నగరంలోని కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ ఎల్లమ్మబండ కు చెందిన 10 మంది స్నేహితులు జీప్టో లో డెలివరీ బాయ్స్ గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా వారికి నెల జీతం రావడంతో సరదాగా పార్టీ చేసుకుందామని అనుకున్నారు. ఇందులో భాగంగా శామీర్ పేట కట్ట మైసమ్మ ఆలయ దర్శనానికి వచ్చిన వారు అమ్మ వారి దర్శనం అనంతరం ఆలయ సమీపంలోనీ చెరువు కాలువ వద్ద వంట చేసుకోగా అందులో కొంత మంది మద్యం సేవించగా , ప్రకాష్ మరియు కృష్ణ అనే వ్యక్తులు మద్యం సేవించలేదు. అనంతరం మధ్యాహ్నం 3 గంటల సమయంలో కృష్ణ, యశ్వంత్ మరియు ప్రవీణ్ లు సరదాగా ఈత కనీ చెరువులో దిగారు. ఇద్దరికీ ఈత రాకపోవడంతో కొంచెం లోపలికి వెళ్ళి అందులో మునిగిపోయారు. ఇది గమనించిన వాళ్ళ స్నేహితులు ప్రవీణ్ మరియు విష్ణు లు వారిని బయటకు తీయడానికి యత్నించి చివరకు యశ్వంత్ ను మాత్రమే బయటకు తీయగా అతను అప్పటికే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో కృష్ణను చెరువులో నుండి బయటకు తీశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఈ నాగమణి విలువ చానా కోట్లట...!

- మున్సిపల్ కమిషనర్ అధికారం ఎక్కాక అందలం నుంచి దిగట్లేదట....
- చేయి తడపందే కమిషనర్ దగ్గర ఫైలు కదలదు
- దమ్మైగూడ మున్సిపల్ కమిషనర్...
- కర్ర కాల్చి వాత పెట్టిన బుద్ధి మారలే
- అడిషనల్ కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్ రాధిక గుప్తా మేడం.. ఒక్కసారి ఇటు దృష్టి సారించండి..
- స్థానికుల డిమాండ్..



**జయభేరి, మేడ్చల్ :**

దమ్మైగూడ మున్సిపల్ కమిషనర్ అంటే గౌరవ మర్యాదలు ఉండేవి. ఇది ఒకప్పటి మాట కానీ ఇప్పటి కమిషనర్ మట్టిలో మాణిక్యం అనుకుంటే కరెన్సీలో మునిగి తేలుతుందని స్థానికులు పలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇక విషయానికొస్తే తమకు ఇంటి నెంబర్ కావాలి మరో అని మొత్తుకుంటే ఒక్కో ఫైలుకు ఒక్కో రేటు... కమిషనర్ మేడం జీతం తీసుకుంటుందో లేదో తెలియదు గాని ప్రజల ఉసురు మాత్రం








ఎంచక్క తాగేస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే రక్తం పిలుస్తున్నారు అంతే... ఒక్క ఇంటి నెంబర్ కోసం అప్లికేషన్ పెట్టుకుంటే కచ్చితంగా అన్ని కాగితాలు సరిగ్గా ఉన్నా సరే కాసులు కక్కందె ఫైలు కదలదు. లంచం ఇవ్వకపోతే ఆ ఫైలు వెనక్కి వస్తుంది అంతే ఎక్కువ మాట్లాడితే అసలు పట్టించుకోరు... ఒకవైపు సిడిఎంఎస్ నిబంధనలు పటిష్టంగా ఉంటే.. అవేవీ పట్టించుకోని దమ్మైగూడ మున్సిపల్ కమిషనర్ తన రాజ్యాంగంలోనే పనిచేస్తుందట.. ఎవరికైనా చెప్పుకుంటారా చెప్పుకోపోండి డోంట్ కేర్ అంటూ ఆడదే కానీ తొడలు కొడుతుంది.. ఇంటి నెంబర్ కావాలంటే మీ ఇల్లు ఎన్ని గజాలు ఉంది గజానికి ఒక రేటు తగ్గిందనుకో ఆ ఫైలు రిజెక్ట్.. ఇది మున్సిపల్ కమిషనర్ వరస.. మున్సిపల్ కమిషనర్ డైరెక్ట్ గా డబ్బులు అడగదండోయ్ సూపర్వైజర్లని నియమించుకొని నడిపిస్తుంది నిర్వాకాన్ని.. స్పెషల్ ఆఫీసర్ అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా మేడం గారు ఒక్కసారి ఈవిడపై దృష్టి సారించాలని తమరు అనుమతిస్తే అన్ని ఆధారాలతో రుజువు చేస్తామని గట్టిగా శబదం చేస్తున్నారు. దీనిపై అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా మేడం దృష్టి సారిస్తుందో లేదో వేచి చూడాల్సిందే...

## రక్త మోడిన రాజీవ్ రహదారి

- డీసీఎం వ్యాన్, టాటా సఫారీ వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి, మరికొంత మందికి గాయాలు

**జయభేరి, ఏప్రిల్ 8:**





రాజీవ్ రహదారి మరొక్కసారి రక్తమోడింది. వేకువ జామున డీసీఎం వ్యాన్, టాటా సఫారీ వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందగా మరికొంత మందికి గాయాలయ్యాయి. ఈ ఘటన మేడ్చల్ జిల్లా శామీర్ పేట సమీపంలో చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి సిద్దిపేట వైపునకు వెళ్తున్న AP15TC 5440 నంబర్ గల డీసీఎం వ్యాన్ మురహరి పల్లి సమీపంలోకి రాగానే అదే సమయంలో అతివేగం, అజాగ్రత్తగా శామీర్ పేట వైపునకు వస్తున్న టాటా సఫారీ వాహనం ఎదురుగా వస్తున్న డీసీఎం ను ఢీకొంది. ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ పక్కన ఉన్న వర్గల్ గ్రామానికి చెందిన రాజు (18) మరియు టాటా సఫారీ వాహనంలో ఉన్న మురహరిపల్లికి చెందిన శ్రవణ్ (23) లు దుర్మరణం చెందారు. కాగా డీసీఎం డ్రైవర్, టాటా సఫారీ వాహనంలో ఉన్న గణేష్, వంశీ, ప్రశాంత్ రెడ్డి, విజయ్, ప్రవీణ్ లకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న జీనోమ్ వ్యాలీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆర్ వి ఎం ఆస్పత్రికి తరలించి మృతి చెందిన వారిని పోస్ట్ మార్టం నిమిత్తం మేడ్చల్ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.






## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జయభేరి, మేడ్చల్ :**

న్యూ లిటిల్ లిల్లీ హై స్కూల్ జీడిమెట్ల లో కలిసి చదువుకున్న విద్యార్థులు 18 సంవత్సరాల తరువాత ఒకచోట కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. న్యూ లిటిల్ లిల్లీ హై స్కూల్ 200607 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు మంగళవారం ఓ ఫామ్ హౌస్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదివిన బడి, నాడు గురువులను నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. స్నేహితులకు ఎలాంటి ఆపద సమయాల్లో అయిన అండగా ఉండాలని సూచించారు. 18 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో స్నేహితులతో ఆత్మీయంగా పలుకరించుకుని విందు, వినోదాలతో సాయంత్రం వరకు సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రసాద్, సౌజన్య, శాంతి ప్రియ, శ్రావణి, విక్రమ్, వేణు గోపాల్, సాయి దీప్, శారత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పే రివిజన్ కమిషన్ అమలు చేయకపోవడం విచారకరం




**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ యూనిట్ కార్యవర్గ సమావేశం ఈ రోజు అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి మాట్లాడుతూ 2023 జులై నుండి అమలు చేయవలసిన ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్స్ పే రెవిజన్ కమిషన్ ఇంతవరకు అమలు చేయక పోవడ మరియు 5 విడతల D. A విడుదల చేయకపోవడం వల్ల ఉద్యోగులు, పెన్షనర్స్ ఆర్థికముగా చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసినారు. ప్రభుత్వం ఇకనైనా కనికరించి డి. ఏలు పి, ర్, సి అమలు చేయాలని అసోసియేట్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి,ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్ కోరినారు. జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా, రాష్ట్ర శాఖలు బాద్యులు ఈ విషయంపై ప్రభుత్వంపై వత్తిడి పెంచాలని కోరినారు. అనంతరం ఈ మాసం ఆర్థిక నివేదిక కోశాధికారి పంగునూరు లింగయ్య ప్రవేశ పెట్టి ఆమోదము పొందినారు. హాజరైన కార్యవర్గంనకు కీ.శే. దేవతల శాంసన్ రిటైర్డ్ జ్ఞాపకార్థం వారి శ్రీమతి దేవతల ప్రేమలీల రిటైర్డ్ సభ్యురాలు, కుటుంబ సభ్యులు భోజనాలు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహాక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, గంధం వసంత,కార్యవర్గ సభ్యులు జంపాల యాదగిరి, గుమ్మడవల్లి కోటయ్య, మునిని వీరయ్య, లోకేష్, కాషమళ్ళ చెన్నయ్య, బోలుసాని సత్యనారాయణ, మోటమర్రి పురుషోత్తం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు సమాజ సేవ ఎంతో అవసరం

- ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం హరిప్రియ విద్యార్థులకు సూచించారు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలం లోని మైనంపల్లి గ్రామంలో గత ఏడు రోజుల నుంచి క్యాంపు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో ఎస్టీ గురుకుల డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థినిలు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ర్యాలీతో పచ్చదనం, పరిశుభ్రతపుస్తక పఠనం డ్రగ్స్ వినియోగంలో కలిగే అనర్ధాలు, బాల్యవివాహాలు, కుల నిర్మూలన, నీటి పొదుపు, వ్యక్తిగత పరిసరాల, పరిశుభ్ర తలను ప్రజలకు వివరించారు. విద్యతోపాటు సమాజంలో జరిగే పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ఎన్ఎస్ఎస్ వి ద్యార్థినిలు కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మీనేశ్వరి, డాక్టర్ ఏ శ్యామల, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్వేత, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**జయభేరి, ఎల్బీనగర్ :**

మనసురాబాద్ M.E. రెడ్డి గార్డెన్స్ లో బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్సవాలు, రంగారెడ్డి జిల్లా అర్బన్ నూతన అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య, AVN రెడ్డి, వారితో పాటు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఎల్. బి. నగర్ నియోజకవర్గ బిజెపి కార్పొరేటర్లు ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పేదోడి రైలు.. గరీభ్ రథ్ ఎక్స్‌ప్రెస్

- ఈ రైలులో ప్రయాణానికి కిలో మీటరుకు కేవలం 68 పైసలు మాత్రమే చార్జీ

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 8:**

భారతీయ రైల్వే నిత్యం లక్షలాది మంది గమ్యస్థానాలకు చేరుస్తున్నది. ఇందులో అత్యాధునిక సౌకర్యాలను బట్టి ప్రయాణికుల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నది. రైలు స్లీపర్, జనరల్ కోచ్‌లు, చైర్‌కార్, ఏసీ కోచ్‌లలో చార్జీలు ఎక్కువగా ఉంటాయి. అలాగే, వందే భారత్, రాజధాని, శతాబ్ది రైళ్లలోనూ టికెట్ల ధరలు భారీగా ఉంటాయి. అయినా, చాలామంది టికెట్ల ధరలు ఏమాత్రం లెక్క చేయకుండా రైళ్లలో ప్రయాణం చేసేందుకు ఆసక్తి చూపుతుంటారు. రైలు ప్రయాణ వేగం, అందులో అందించే సేవల కారణంగా టికెట్ల ధరలు భారీగా ఉంటాయి.డిమాండ్, సీట్ల లభ్యతను బట్టి కూడా ఆయా రైళ్లలో టికెట్ల ధరలు మారుతూ వస్తుంటాయి. ఇందులో ధరలు కొన్ని సార్లు విమాన టికెట్లతో సమానంగా ఉంటాయి. అయితే, ప్రీమియం రైళ్లలో అందించే సౌకర్యాలతో సమానంగా మధ్య తరగతి, దిగువ ఆదాయ వర్గాల ప్రయాణికులు సైతం ఏసీ కోచ్‌లలో ప్రయాణించేలా ఈ రైలును అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. స్పీడ్ పరంగా ఈ రైలు సైతం వందే భారత్, రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో పోటీపడడం విశేషం. ఇంతకీ ఆ రైలు పేరు ఏంటో చెప్పలేదు కదూ.. అదేనండి గరీభ్ రథ్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలులో ప్రయాణానికి కిలో మీటరుకు కేవలం 68 పైసలు మాత్రమే చార్జీ వసూలు చేస్తారు.కేంద్రం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన వందే భారత్ రైలు సగటు వేగం గంటకు 66 నుంచి 96 కిలోమీటర్ల వేగం కాగా.. గరీబ్ రథ్ రైలు సగటు వేగం గంటకు 70 నుంచి 75 కిలోమీటర్లు. అలాగే, రైలులో ఫుల్ ఏసీ సౌకర్యం అంటుంది. ఇక చార్జీలు కూడా తక్కువగానే ఉంటాయి. ఈ చార్జీతోనే ఏసీ కోచ్‌లోనే ప్రయాణం చేయొచ్చు. అందుకే ఈ రైలును పేదల రాజధాని ఎక్స్‌ప్రెస్‌గా పిలుస్తుంటారు. తక్కువ ఖర్చుతో ఏసీ కోచ్‌లలో పేదలు ప్రయాణించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ రైలును 2006 అక్టోబర్‌లో తొలిసారిగా పట్టాలెక్కించింది. తొలి రైలు బిహార్‌లోని సహర్సా నుంచి అమృత్‌సర్‌కు నడిచిందింది. ప్రస్తుతం ఈ రైలు దేశవ్యాప్తంగా 26 మార్గాల్లో నడుస్తున్నది. ఢిల్లీముంబయి, పాట్నాకోల్‌కతా తదితర మార్గాల్లో నడుస్తున్నది. ఇక చెన్నై నుంచి ఢిల్లీ హజ్రత్ నిజాముద్దీన్ మధ్య నడుస్తుండగా.. ఇదే దేశంలో అత్యధిక దూరం ప్రయాణించే గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ కావడం విశేషం. ఈ రైలు 2075 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. రైలు చెన్నై నుంచి ఢిల్లీకి 28 గంటల 30 నిమిషాల్లో చేరుతుంది. ఈ రైలులో టికెట్ ధర రూ.1500 మాత్రమే. ఇక గరీబ్ రథ్ రైళ్లు ఎప్పుడూ ఫుల్ బిజీగా ఉంటాయి. దాంతో టికెట్ల పొందడం కష్టమే. ఇక తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణ మధ్య ఓ గరీబ్ రథ్ రైలు నడుస్తుంది. విశాఖపట్నం - సికింద్రాబాద్ (1273912740) మధ్య రైలు రాకపోకలు సాగిస్తుంది. అలాగే, సికింద్రాబాద్ నుంచి కర్నాటకలోని యశ్వంత్‌పూర్ (1273512736) మధ్య మరో రైలు నడుస్తుంది. ఆయా రైళ్లకు ప్రయాణికుల నుంచి ఫుల్ డిమాండ్ ఉన్నది.

## ఆస్పత్రిలో అలేఖ్య చిట్టి..

- బ్రీతింగ్ అందడం లేదు!



**జయభేరి, రాజమండ్రి, ఏప్రిల్ 8:**

అలేఖ్య చిట్టి పికిల్స్ వ్యాపారం మూత పడింది. కాదు కాదు... ఆ వ్యాపారాన్ని మూసివేస్తున్నట్లు పెద్దమ్మాయి సుమ కంచర్ల స్వయంగా ప్రకటించారు. తన చెల్లెలు ఆస్పత్రి పాలైందని, ఇకనైనా ట్రోలింగ్ ఆపేయమని ఆవిడ ప్రాధేయపడ్డారు. కన్నీళ్లు పెట్టుకుంటూ ఒక వీడియో విడుదల చేశారు. బ్రీతింగ్ ఇష్యూస్ వల్ల అలేఖ్య చిట్టి ఆసుపత్రిలో చేరినట్లు ఆమె అక్క సుమ కంచర్ల తెలిపారు. క్షమాపణలు కోరుతూ వీడియో చేసినా సరే ట్రోలింగ్ పేజీలు, మీమర్స్ తమను వదలడం లేదని సుమ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆడియో లీక్ అయిన తర్వాత అలేఖ్య ఎందుకు బయటకు రాలేదని చాలా మంది ప్రశ్నిస్తున్నారని, ఆ వివాదం తర్వాత తన చెల్లికి ఏం చేయాలో తెలియలేదని, అందుకే బయటకు రాలేదని ఆవిడ వివరించారు.ఆడియో లీక్ కాంట్రవర్సీ తర్వాత అలేఖ్యకు బ్రీతింగ్ సమస్యలు వచ్చాయని సుమ కంచర్ల వివరించారు. డాక్టర్స్ దగ్గరకు తీసుకు వెళ్లగా బీపీతో పాటు కొన్ని టాబ్లెట్స్ ఇచ్చారని, అప్పుడు ఆరోగ్యం కొంత కుదుట పడిందని, మళ్లీ ట్రోలింగ్ చూశాక బ్రీతింగ్ సమస్యలు మొదలయ్యాయని, దాంతో తన చెల్లెల్ని ఆసుపత్రిలో చేర్పించామని ఆవిడ కన్నీరు మున్నీరయ్యారు.తమ చెల్లెలికి చావు తప్ప మరొక దిక్కు లేదని, ప్రతి రోజు కొంత మంది యూట్యూబర్లు, ఒక సెక్షన్ ఆఫ్ మీడియా (న్యూస్ ఛానల్స్) రెండేసి వీడియోలు చొప్పున చేస్తున్నారని, తమను టార్గెట్ చేశారని సుమ కంచర్ల కన్నీళ్లు పెట్టుకున్నారు. చావు తప్ప మరొక దిక్కు లేదంటూ ఆవిడ తీవ్ర వేదనకు లోను అయ్యారు. మూడు నెలల క్రితం తమ తండ్రి మరణించారని, ఇప్పుడు మరొక చావును తట్టుకునే శక్తి తమ కుటుంబానికి లేదని, ఇక్కడితో ఈ వివాదానికి ముగింపు పలకాలని తాము కోరుకుంటున్నట్లు ఆవిడ తెలిపారు. క్షమించలేని తప్పు ఏది ఉండదని, చావుకు మించిన పెద్ద తప్పు ఏముంటుందని ఆవిడ ప్రశ్నించారు.ఆడియో లీక్ కాంట్రవర్సీ తర్వాత తన చెల్లెలు బయటకు వచ్చే పరిస్థితి లేదని, అందువల్లే సారీ చెబుతూ ముందుగా వీడియో చేయలేకపోయిందని, తర్వాత ఆమెతో సారీ చెప్పిస్తూ ఒక వీడియో చేయించినా తమను వదలడం లేదని సుమ కంచర్ల ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని రోజులు సోషల్ మీడియాకు దూరంగా ఉండడం మంచిది అంటూ సుమకు నెటిజనులు కొందరు సలహాలు ఇస్తున్నారు.

## ఈ నెల 10 న మదర్స్ మిల్క్ బ్యాంక్ ప్రారంభం

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 8:**

ఈ నెల 10 న ధాత్రి సమగ్ర చనుబాలివ్వడం నిర్వహణ కేంద్రం 'మదర్స్ మిల్క్ బ్యాంక్' ఈ నెల 10 న ప్రారంభిస్తున్నట్లు సుషేనా హెల్త్ ఫౌండేషన్ తెలిపింది. గురువారం ఉదయం 11.00 గంటలకు మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆవరణలో జరిగే ఈ ప్రయరంభోస్సవానికి సీనియర్ పీడియాట్రిషియన్ సుషేన హెల్త్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ ముర్కి,సుషేన హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సీనియర్ పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ డాక్టర్ సంతోష్ క్రలేటి, మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపింది .ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తల్లి మరియు పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందన్నారు. అంతే కాకుండా తల్లి మరియు పిల్లల అవగాహన పెంచడంలో కీలకమైనదని తెలిపింది.

# బీఆర్ఎస్ సభకు 3 వేల బస్సులు

- ఆర్టీసీకి బస్సుల కోసం రూ.8 కోట్లు చెల్లింపు
- ఉమ్మడి వరంగల్ నేతలతో కేటీఆర్ భేటీ
- గ్రేటర్ పరిధిలోని నేతలతో సమావేశం
- త్వరలో నియోజకవర్గాలకు ప్రచార సామగ్రి
- రజతోత్సవ సభ ఏర్పాట్లు ముమ్మరం




**జయభేరి, హైదరాబాద్, మర్చి 8:**

వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే పార్టీ రజతోత్సవ సభ కోసం బీఆర్ఎస్ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలవారీగా పార్టీ కీలక నేతలతో వరుస భేటీలు నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా జన సమీకరణపై పార్టీ అధినేత కే.చంద్రశేఖర్‌రావు దిశా నిర్దేశం చేశారు. కేసీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు సమావేశాలు ఏర్పాటు చేసుకుని జన సమీకరణ ప్రయత్నాలు వేగవంతం చేశారు. గ్రామాల వారీగా లెక్కలు వేసుకుంటూ వాహనాలు సమకూర్చుకుంటున్నారు. సభకు తరలివచ్చే ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తల కోసం 3 వేల బస్సులు సమకూర్చాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీకి దరఖాస్తు చేసింది. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు సోమవారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను కలిశారు. బస్సులకు అద్దె కోసం రూ.8 కోట్ల చెక్కును సజ్జనార్‌కు అందజేశారు.

**ఉమ్మడి వరంగల్ నేతలతో కేటీఆర్ భేటీ**

ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు సోమవారం నందినగర్ నివాసంలో భేటీ అయ్యారు. జన సమీకరణపై చర్చించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కనీసం రెండున్నర లక్షల మందిని సభకు తరలించాలని సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా ముఖ్య నాయకులు, క్రియాశీల కార్యకర్తలతో సమావేశాలను ఈ నెల 12వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పార్టీ ఇచ్చే ప్రచార సామగ్రిని క్షేత్ర స్థాయికి చేరవేసేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కోరారు. పార్టీ కండువాలు, జెండాలు, వాల్ పోస్టర్లు తదితర ప్రచార సామగ్రి పంపిణీ త్వరలో ప్రారంభమవుతుందని చెప్పారు. 'స్వరాష్ట్రాన్ని సాధించాం.. సగర్వంగా నిలబెట్టాం 'నినాదంతో 'ఛలో వరంగల్ 'పేరిట రూపొందించిన రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్‌ను ఒకటిరెండు రోజుల్లో కేటీఆర్ ఆవిష్కరించనున్నారు.

**నేడు 'గ్రేటర్'నేతలతో సమావేశం**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం ఉదయం 10.30కు తెలంగాణ భవన్‌లో జరగనుంది. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ భేటీని సమన్వయం చేస్తారు. సభకు గ్రేటర్ హైదరాబాద్ పరిధి నుంచి జన సమీకరణపై ఈ సమావేశంలో చర్చిస్తారు. గ్రేటర్ పరిధిలోనే బీఆర్ఎస్‌కు ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఉండటంతో జన సమీకరణను పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది.

# పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి
- 27న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి పల్లెలో పట్టణంలో గులాబీ జెండా ఎగరేయాలి

**జయభేరి, దేవరకొండ :**




ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మంగళవారం దేవరకొండ పట్టణంలో ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్లను మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి అని ఆయన అన్నారు.27 న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి పల్లెలో పట్టణంలో గులాబీ జెండా ఎగరేయాలి అని ఆయన కోరారు.రేవంత్ రెడ్డి పాలన పెయిల్ అయింది. హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండు, భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడు. మూగ జీవాలు రేవంత్ రెడ్డిని క్షమించవు అని ఆయన అన్నారు.రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండు అని ఆయన తెలిపారు.వానకాలం రైతుబందు ఎగొట్టిన డబ్బులు 13 వేల కోట్లు.. రుణమాఫీ చేసింది 14 వేల కోట్లు అంటే రైతుబందు ఎగొట్టి రుణ మాఫీ సగం చేసిండు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జర్పుల లోక్య నాయక్,మాధవరం జనార్ధన్ రావు,గాజుల రాజేష్, కేతవత్ శంకర్ నాయక్, డాక్టర్ కేతవత్ రవీందర్, బొడ్డుపల్లి కృష్ణ, జానిబాబా, ఇలియాస్ పటేల్, మకాం చంద్రమౌళి, నల్లగసు సత్యనారాయణ, రెపని ఇద్దయ్య, వడత్య బాలు, పొట్ట మధు, Sk.జామిర్ బాబా, పగిడిమార్రి సతీష్, మేడం రాములు, రిజ్వన్, జాఫర్, లెండల లక్ష్మీకాంత్,శ్రీను, శరత్, పాల్గొన్నారు.

# ఈనెల 10 నుంచి రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానం

- ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు
- చట్టసవరణ తో డబుల్ రిజిస్ట్రేషన్ కు చెక్
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**జయభేరి, హైదరాబాద్:**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సమర్థవంతంగా సులువుగా, వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా మరింత మెరుగైన సేవలను అందించేందుకు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించే పనిలేకుండా కేవలం 10నుంచి 15నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురాబోతున్నామని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రంలో 144సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను మొదటి దశలో ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈనెల 10వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తీసుకురాబోతున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లోని ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లా సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లా శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట్, పెద్దపల్లి జిల్లా రామగుండం, ఖమ్మం జిల్లా కూసుమంచి, ఖమ్మం (R.O), మేడ్చల్ (R.O), మహబూబ్ నగర్(R.O), జగిత్యాల, నిర్మల్, వరంగల్ ఫోర్ట్, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్,భువనగిరి,చౌటుప్పల్,నాగర్‌కర్నూల్ మొత్తం 22 చోట్ల ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒకేరోజు ఒకే సమయంలో ఎక్కువ దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం సమర్పించడం వలన జరిగే జప్యాన్ని నివారించడానికి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ రోజు వారి పని వేళలను 48 స్లాట్లుగా విభజించడం జరిగిందన్నారు. ప్రజలు నేరుగా "registration.telangana.gov.in" వెబ్‌సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని ఆ రోజు నిర్ధేశించిన సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని వెంటనే వెళ్లిపోవచ్చన్నారు.

స్లాట్ బుక్ చేసుకోనివారికోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు, ఐదు వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లను అనుమతిస్తారని, నేరుగా కార్యాలయానికి వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ పద్ధతిలో దస్తావేజులు స్వీకరిస్తారని తెలిపారు.

**అధిక రద్దీ కార్యాలయాల్లో అదనపు సిబ్బంది నియామకం**

పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని సులభతరం చేయడానికి మరియు 48 స్లాట్స్ కన్నా ఎక్కువ స్లాట్స్ అవసరం ఉన్న కార్యాలయాలలో ఇప్పుడున్న సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తామని, ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు మరియు సిబ్బందిని నియమించడం జరిగిందని, దీనివలన కుత్బుల్లాపూర్ కార్యాలయంలో 144 స్లాట్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రీ ఆర్గనైజేషన్ చేస్తున్నామని, ఇందులో భాగంగా అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని అనుసంధానం చేసి పనిభారాన్ని సమానం చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ విధానాన్ని ముందుగా రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట - సరూర్ నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధిని విలీనం చేయడం జరిగిందని తెలిపారు.

**దస్తావేజులను స్వయంగా తయారు చేసుకోవచ్చు**

రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రజలు ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా దస్తావేజులను తయారు చేసుకోవడానికి వెబ్ సైట్ లో ఒక మాడ్యూల్ ని ప్రవేశపెట్టామని మొదటగా సేల్ డీడ్ దస్తావేజుల కోసమే ఈ సౌకర్యం ఉంటుందని ఇది కూడా ఐచ్ఛికమేనని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో దస్తావేజు పైన అమ్మినవాళ్ళు, కొన్నవాళ్లు, సాక్షులు మరియు సబ్ రిజిస్ట్రార్ వ్యక్తిగతంగా/భౌతికంగా సంతకాలు చేయడానికి చాలా సమయం పట్టడం వలన దస్తావేజు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా ఆలస్యమవుతుంది. దీని వలన ప్రజల సమయం వృధా అవడం ద్వారా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని నివారించడానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్ ఇసంతకం ప్రవేశపెడుతున్నామని ఈనెల చివరిలోగా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

**డబుల్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణ**

ప్రతిరోజు ఎక్కడో ఒకచోట మా ఆస్తి డబుల్ రిజిస్ట్రేషన్ జరిగిందనే ఫిర్యాదులు ప్రజల నుండి ఎక్కువగా వస్తున్నాయని, డబుల్ రిజిస్ట్రేషన్లను నివారించడానికి చట్టాన్ని సవరించబోతున్నామని తెలిపారు. డబుల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి వివిధ రాష్ట్రాలు ఇప్పటికే చట్టాలను సవరించుకున్నాయని, అదేవిధంగా తెలంగాణలో కూడా చట్టసవరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రిజిస్ట్రేషన్ చట్టంలో కొత్తగా సెక్షన్స్ 22 కి సవరణ చేస్తూ సెక్షన్ 22బి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.



## పవన్ కళ్యాణ్ కొడుకుకు ప్రమాదం

- త్వరగా కోలుకోవాలని నేతల ప్రార్థన

**జయభేరి, విజయవాడ, ఏప్రిల్ 8:**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడికి జరిగిన ప్రమాదంపై సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లాలో పర్యటన ముగిసిన తరువాత పవన్ కళ్యాణ్ విశాఖకు చేరుకోనున్నారు. అటు నుంచి సింగపూర్ వెళ్లేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. కుమారుడికి గాయాలైనట్లు తెలిసినా పవన్ కళ్యాణ్ తన పర్యటన రద్దు చేసుకోకుండా ఇచ్చిన మాట మేరకు టూర్ కొనసాగించారు.పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. సింగపూర్ లోని స్కూల్లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో పవన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ కు గాయాలైన విషయం ఆందోళన కలిగించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని చంద్రబాబు భగవంతుని ప్రార్థిస్తూ పోస్ట్ చేశారు.సింగపూర్‌లోని ఒక పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో పవన్ కళ్యాణ్ అన్న కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డారని తెలిసి షాక్ అయ్యాను. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబానికి బలం, మనోధైర్యం చేకూరాలని లోకేష్ ఆకాంక్షించారు.సింగపూర్‌లోని పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డారని మాజీ సీఎం జగన్ షాకయ్యారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబం గురించి ఆలోచిస్తున్నాను. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని వైసీపీ అధినేత జగన్ ఆకాంక్షించారు.

**సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటన**

స్కూల్ బిల్డింగ్ లోజరిగిన అగ్నిప్రమాదంపై సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ అధికారులు స్పందించారు. 278, రివర్ వ్యాలీ రోడ్‌లో అగ్నిప్రమాదం సంభవించినట్లు ఈరోజు ఉదయం 9:45 గంటలకు SCDFకి సమాచారం అందింది. 3 అంతస్తుల బిల్డింగులో రెండవ, మూడవ అంతస్తులలో మంటలు చెలరేగాయి. మూడవ అంతస్తు యూనిట్ వెలుపల ఒకచోట చాలా మంది వ్యక్తులు ఉన్నారు. నిర్మాణ కార్మికులు సహా మెటల్ స్కాఫోల్డింగ్ నిచ్చెనను ఉపయోగించి అగ్ని ప్రమాదం కారణంగా బిల్డింగ్ లో చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాం. సమాచారం అందిన వెంటనే SCDF టీమ్ అక్కడికి చేరుకుని నిచ్చెనలు, కంబైన్డ్ ప్లాట్‌ఫారమ్ నిచ్చెన ద్వారా పైకి చేరుకుని దాదాపు 80 మందిని మేం రక్షించాం. దాదాపు 30 నిమిషాల్లోనే మూడు వాటర్ జెట్‌లతో మంటలను ఆర్పివేశారు. కానీ ఈ ప్రమాదంలో మొత్తం 19 మంది గాయపడగా.. వారిలో నలుగురు పెద్దవారు, 15 మంది పిల్లలు ఉన్నారని తెలిపారు. గాయపడిన వారిని చికిత్స అందించేందుకు ఆసుపత్రులకు తరలించినట్లు SCDF టీమ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

# పంజాబ్ భల్లే భల్లే.. చెన్నైపై అద్భుత విజయం




ఐపీఎల్‌లో మరో పోరు అభిమానులను కట్టిపడేసింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 18 పరుగుల తేడాతో చెన్నై సూపర్‌కింగ్స్‌పై అద్భుత విజయం సాధించింది. తొలుత పంజాబ్ 20 ఓవర్లలో 219/6 స్కోరు చేసింది. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(42 బంతుల్లో 103, 7ఫోర్లు,9సిక్స్‌లు) సూపర్ సెంచరీతో కదంతొక్కాడు. చివర్లో శశాంక్‌సింగ్(36 బంతుల్లో 52 నాటౌట్, 2ఫోర్లు, 3సిక్స్‌లు) అర్ధసెంచరీతో పంజాబ్ భారీ స్కోరు అందుకుంది. ఖలీల్, అశ్విన్ రెండేసి వికెట్లు తీశారు. లక్ష్యఛేదనలో చెన్నై 20 ఓవర్లలో 201/5 స్కోరుకు పరిమితమైంది. కాన్వె (49 బంతుల్లో 69, 6ఫోర్లు, 2సిక్స్‌లు) అర్ధ సెంచరీతో ఒంటరిపోరాటం చేశాడు. దూబే (42), ధోనీ(27) రాణించినా జట్టును గెలిపించలేకపోయారు. ఫెర్గుసన్ (2/40) రెండు వికెట్లు తీశాడు.
సెంచరీ చేసిన ప్రియాన్ష్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

నిర్దేశిత లక్ష్యఛేదనలో చెన్నైకి మెరుగైన శుభారంభమే దక్కింది. ఓపెనర్లు రచిన్ రవీంద్ర (36), డేవాన్ కాన్వె పంజాబ్ బౌలింగ్‌ను దీటుగా ఎదుర్కొంటూ పరుగులు సాధించారు.
ముఖ్యంగా కాన్వె దూకుడు కనబరిచాడు. ఇన్నింగ్స్ జోరందుకుంటున్న తరుణంలో బౌలింగ్ మార్పుగా వచ్చిన మాక్స్‌వెల్.. రచిన్‌ను ఔట్ చేసి తొలి వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ వేశాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (1) ఇలా వచ్చి అలా వెళ్లాడు. ఫెర్గుసన్ బౌలింగ్‌లో డ్రైవ్ ఆడబోయిన రుతురాజ్.. శశాంక్‌సింగ్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే(27 బంతుల్లో 42, 3ఫోర్లు, 2సిక్స్‌లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఓవైపు కాన్వె జోరుకు దూబే దూకుడు తోడవ్వడంతో లక్ష్యం అంతకంతకూ తగ్గుతూ పోయింది. వీరిని విడగొట్టేందుకు కెప్టెన్ అయ్యర్ చేసిన ప్రయత్నాల్లో భాగంగా ఫెర్గుసన్ స్లోబాల్‌కు దూబే క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. కాన్వె రిటైర్డ్ ఔట్‌గా పెవిలియన్ చేరగా, ఆఖర్లో ధోనీ(12 బంతుల్లో 27, ఫోర్, 3సిక్స్‌లు) మెరుపులు మెరిపించాడు. ఉన్నంత సేపు బ్యాటు ఝులిపించిన మహీ అభిమానులను అలరించాడు. యశ్ ఠాకూర్ వేసిన చివరి ఓవర్‌లో చెన్నై విజయానికి 28 పరుగులు అవసరం కాగా, ధోనీ వికెట్‌తో పాటు 9 పరుగులే వచ్చాయి.
పంజాబ్ ఇన్నింగ్స్‌లో ప్రియాన్ష్ ఆర్య ఆటే హైలైట్. సహచర బ్యాటర్లు క్రమం తప్పకుండా పెవిలియన్‌కు చేరుతున్నా అతడు ఒంటరి పోరాటం చేశాడు. ప్రభ్‌సిమ్రన్ (0), శ్రేయస్ (9), స్టోయినిస్ (4), వధేర (9), మ్యాక్స్‌వెల్ (1) అలా వచ్చి ఇలా వెళ్లినా ఆర్య ఇన్నింగ్స్‌లో దూకుడు తగ్గలేదు. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్ బాదిన అతడు.. 19 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేశాడు. అశ్విన్ 12వ ఓవర్లో 2 సిక్సర్లు కొట్టి 80లలోకి వచ్చిన ఈ ఢిల్లీ కుర్రాడు.. పతిరాన 13వ ఓవర్లో 6, 6, 6, 4తో 39 బంతుల్లో తొలి శతకాన్ని నమోదు చేశాడు. 13 ఓవర్లకు పంజాబ్ 151 స్కోరు చేస్తే అందులో ఆర్య చేసిన పరుగులే 100. దూకుడుగా ఆడే క్రమంలో అతడు.. నూర్ వేసిన 14వ ఓవర్లో నిష్క్రమించినా ఆఖర్లో శశాంక్ సింగ్, యాన్సెన్ (19 బంతుల్లో 34 నాటౌట్, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) వేగంగా ఆడి కింగ్స్‌కు భారీ స్కోరును అందించారు. ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (డీపీఎల్)లో మెరుపులు మెరిపించిన ప్రియాన్ష్‌ను మెగా వేలంలో పంజాబ్ 3.8 కోట్లకు దక్కించుకుంది. డీపీఎల్‌లో సౌత్‌ఢిల్లీ సూపర్‌స్టార్స్‌కు ప్రాతినిధ్యం వహించిన ఈ 24 ఏండ్ల యువ క్రికెటర్..పంజాబ్ తరఫున దుమ్మురేపుతున్నాడు.

**సంక్షిప్త స్కోర్లు:**
పంజాబ్: 20 ఓవర్లలో 219/6 (ఆర్య 103, శశాంక్ 52 నాటౌట్, ఖలీల్ 2/45, అశ్విన్ 2/48)
చెన్నై: 20 ఓవర్లలో 201/5(కాన్వె 69, దూబే 42, ఫెర్గుసన్ 2/40, మ్యాక్స్‌వెల్ 1/11)

## ఉదయాన్నే ఒక స్పూన్ నెయ్యిని ఇలా తీసుకుంటే..
# ఎంతటి రోగమైనా ఇట్టే మాయం..!

- **రోజూ ఉదయం ఖాళీ కడుపుతో గోరు వెచ్చని నీళ్లలో కొన్ని వస్తువులు కలిపి తీసుకుంటే..ఊహించని ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు కూడా చెక్ చెప్పవచ్చు అంటున్నారు. అంతేకాదు.. ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో నెయ్యి కలిపి తీసుకుంటే ఎంతటి రోగమైనా ఇట్టే మాయమౌతుందని నిపుణులు చెబుతున్నారు. ఆ వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..**



ఆహారపు అలవాట్లు, జీవశైలి, కొన్ని రకాల చిట్కాలు పాటిస్తుంటే శరీరం ఎప్పటికీ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటుందని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మన రోజువారి అవాట్లతో మన శరీరాన్ని అన్ని రకాల వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చునని చెబుతున్నారు. అందులో భాగంగా మనం ప్రతి రోజూ ఉదయాన్నే తీసుకునే ఆహారం కూడా అతి ముఖ్యమైనది. చాలా మందికి ఉదయాన్నే గోరువెచ్చని నీళ్లు తాగే అలవాటు ఉంటుంది. ఇది చాలా రకాలుగా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో గోరు వెచ్చని నీళ్లలో కొన్ని వస్తువులు కలిపి తీసుకుంటే..ఊహించని ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు కూడా చెక్ చెప్పవచ్చు అంటున్నారు. అంతేకాదు.. ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో నెయ్యి కలిపి తీసుకుంటే ఎంతటి రోగమైనా ఇట్టే మాయమౌతుందని నిపుణులు చెబుతున్నారు.
విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఉన్న నెయ్యి వేడి నీటిలో కలిపి తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వేడి నీటిలో నెయ్యి కలిపి ఖాళీ కడుపుతో తాగితే మలబద్ధకం తగ్గి, జీర్ణక్రియ మెరుగుపడుతుంది. నెయ్యి కలిపిన వేడి నీళ్లు తాగితే పొట్ట చుట్టూ ఉండే కొవ్వు కూడా తగ్గుతుంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్న నెయ్యి మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉన్న నెయ్యి ఎముకల బలాన్ని పెంచడానికి సహాయపడుతుంది. దీంతో కీళ్ల నొప్పులు, కాళ్ల నొప్పుల వంటివి కూడా తగ్గుతాయి. గోరువెచ్చని నీటిలో నెయ్యిని కలిపి తీసుకోవటం వల్ల బాడీ డీటాక్స్ అవుతుంది. కొలెస్ట్రాల్ బర్న్ అవుతుంది. దీంతో బరువు తగ్గుతారు. శరీరం ఆరోగ్యానికి అవసరమైన విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్ అందుతాయి. ఇవన్నీ కూడా మనలో రోగనిరోధక శక్తిని పెంచేవిగా పనిచేస్తాయి. కిడ్నీల ఆరోగ్యానికి సపోర్ట్ చేస్తుంది. ఇది మొత్తం ఆరోగ్యానికి చాలా మంచిది. నీళ్లలో నెయ్యి కలిపి తాగడం వల్ల పేగులు పొడిబారడంతోపాటు జీర్ణశక్తి మెరుగుపడుతుంది. దీనివల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. గోరువెచ్చని నీళ్లలో నెయ్యి కలిపి తాగడం వల్ల కళ్లకు కూడా మేలు జరుగుతుంది. అంతేకాదు చర్మానికి కూడా చాలా మంచిది. నెయ్యి చర్మాన్ని మెరిసేలా చేస్తుంది.



## సైన్స్ రహస్యం ఇదే..
# సన్‌స్క్రీన్ అధికంగా వాడితే క్యాన్సర్ వస్తుందా?

- **వేసవిలో ఎండల తీవ్రమైన వేడి నుండి చర్మాన్ని రక్షించుకోవడానికి ప్రతి 4-5 గంటలకు ఒకసారి ముఖం, మెడ, చేతులు, కాళ్ళకు 50 SPF ఉన్న సన్‌స్క్రీన్ లోషన్లను పూయడం చాలా ముఖ్యం. ఇది సూర్యుని హానికరమైన కిరణాల నుంచి చర్మాన్ని రక్షించడమే కాకుండా, చర్మ తేమను కాపాడుతుంది. అయితే కొంతమంది..**

చర్మ సంరక్షణలో సన్‌స్క్రీన్ ఒక ముఖ్యమైన భాగం. ఇది సూర్యుని హానికరమైన UV కిరణాల నుంచి మన చర్మాన్ని రక్షిస్తుంది. కాబట్టి మహిళలే కాదు, పురుషులు కూడా రోజూ సన్‌స్క్రీన్ అప్లై చేసుకోవచ్చు. వేసవిలో ఎండల తీవ్రమైన వేడి నుండి చర్మాన్ని రక్షించుకోవడానికి ప్రతి 45 గంటలకు ఒకసారి ముఖం, మెడ, చేతులు, కాళ్ళకు 50 SPF ఉన్న సన్‌స్క్రీన్ లోషన్లను పూయడం చాలా ముఖ్యం. ఇది సూర్యుని హానికరమైన కిరణాల నుంచి చర్మాన్ని రక్షించడమే కాకుండా, చర్మ తేమను కాపాడుతుంది. అలాగే అకాల వృద్ధాప్యాన్ని నివారిస్తుంది. నిపుణులు కూడా సన్‌స్క్రీన్ వాడటం తప్పనిసరనే చెబుతున్నారు. అయినప్పటికీ కొంతమంది సన్‌స్క్రీన్ ఎక్కువగా అప్లై చేయడం వల్ల చర్మ క్యాన్సర్ వస్తుందని అంటున్నారు.


**సన్‌స్క్రీన్ చర్మ క్యాన్సర్‌కు కారణమవుతుందా?**
సన్‌స్క్రీన్ వల్ల చర్మ క్యాన్సర్ వస్తుందని చాలా మంది నమ్ముతారు. కానీ సన్‌స్క్రీన్ వాడకానికి, చర్మ క్యాన్సర్‌కు ఎటువంటి సంబంధం లేదని నిపుణులు అన్నారు. నిజానికి, సన్‌స్క్రీన్ చర్మానికి రక్షణ కవచంగా పనిచేస్తుంది. ఇది అనేక రకాల చర్మ క్యాన్సర్‌కు కారణమయ్యే హానికరమైన UV కిరణాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. కాబట్టి, సన్‌స్క్రీన్ వాడటం చాలా అవసరం.

**చర్మం రంగు ముదురు రంగులో ఉంటే సన్‌స్క్రీన్ రాసుకోవాల్సిన అవసరం లేదా?**
కొంత మంది నల్లగా ఉండేవారు సన్‌స్క్రీన్ వేసుకోవాల్సిన అవసరం లేదని అనుకుంటారు. కానీ చర్మం రంగుతో సంబంధం లేకుండా సన్‌స్క్రీన్ వినియోగించాలి. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా, సురక్షితంగా ఉంచడంలో సహాయపడుతుంది. హైపర్‌పిగ్మెంటేషన్, సన్‌బర్న్, చర్మ క్యాన్సర్‌ను నివారిస్తుంది.

**వర్షా కాలంలో సన్‌స్క్రీన్ అప్లై చేయవలసిన అవసరం లేదా?**
వర్షాకాలం, మేఘావృతమైన వాతావరణంలో సూర్య కిరణాలు శరీరంపై ఎక్కువగా పడవు. కాబట్టి సన్‌స్క్రీన్ రాసుకోవాల్సిన అవసరం లేదని చాలా మంది అనుకుంటారు. అయితే, ఈ రోజుల్లో కూడా హానికరమైన UV కిరణాలు మేఘాలగుండా చొచ్చుకుపోయి చర్మాన్ని దెబ్బతీస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి మేఘావృతమైన రోజులలో కూడా సన్‌స్క్రీన్ తప్పనిసరి.

**SPF ఉన్న మేకప్ సరిపోతుందా? వీరికి సన్‌స్క్రీన్ అవసరం లేదా?**
నేటి కాలంలో చాలా ఫౌండేషన్లు, లేతరంగు గల మాయిశ్చరైజర్లు SPF తో వస్తున్నాయి. అందువల్ల చాలా మంది మేకప్ వేసుకునేటప్పుడు సన్‌స్క్రీన్ అప్లై చేయాల్సిన అవసరం లేదని అనుకుంటారు. కానీ ఇది చర్మాన్ని రక్షించదు. చర్మ సంరక్షణకు సరైన సన్‌స్క్రీన్ అప్లై చేయడం చాలా అవసరం.

**సన్‌స్క్రీన్ మన శరీరం విటమిన్ డి ని గ్రహించకుండా నిరోధిస్తుందా?**
సన్‌స్క్రీన్ మన శరీరం సూర్య కిరణాల నుండి విటమిన్ డి ని గ్రహించకుండా నిరోధిస్తుందనే అపోహ చాలా మందిలో ఉంటుంది. కానీ సన్‌స్క్రీన్ వాడినప్పటికీ తగినంత మొత్తంలో విటమిన్ డిని సూర్యుని నుంచి గ్రహించగలవు. తక్కువ మొత్తంలో సూర్యకాంతికి గురికావడం ద్వారా శరీరంలో విటమిన్ డి ఉత్పత్తి అవుతుంది. ఆహారం లేదా ఇతర సప్లిమెంట్ల ద్వారా కూడా విటమిన్ డి పొందవచ్చని నిపుణులు అంటున్నారు.





# అల్లు అర్జున్, అట్లీల అంతర్జాతీయ చిత్రం

'పుష్పా' ఫ్రాంచైజీ తర్వాత అల్లు అర్జున్ ఇమేజ్ ఆకాశమంత ఎత్తుకు చేరుకుంది. దాంతో ఆయన తాజా సినిమాకోసం అభిమానులేకాక, సగటు ప్రేక్షకులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ఐకాన్‌స్టార్ కొత్త సినిమా అప్‌డేట్ వచ్చేసింది. మంగళవారం ఆయన పుట్టినరోజు. ఈ సందర్భంగా కొత్త సినిమా అప్‌డేట్‌ని తెలియజేస్తూ.. లాస్ ఏంజెల్స్‌లోని ఓ స్టూడియోలో అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ, హాలీవుడ్ టెక్నీషియన్స్‌పై చిత్రీకరించిన ఓ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. పానిండియా డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ ఈ అంతర్జాతీయ చిత్రాన్ని నిర్మించనున్నారు. 'A22 x A6'గా పిలవబడుతున్న ఈ చిత్రం భారతీయ విలువలతో కూడిన కథనంతో ఓ భారీ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఆకర్షించేలా యాక్షన్, భావోద్వేగాలు ఉంటాయని, అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్, హాలీవుడ్ స్థాయి మేకింగ్‌తో సినిమా రూపొందనున్నదని మేకర్స్ వెల్లడించారు. ఈ ఏడాది చివర్లో చిత్రీకరణ మొదలుకానున్న ఈ పానిండియా సినిమాకు సంబంధించిన మిగతా విషయాలు త్వరలోనే వెల్లడికానున్నాయి.

# హనుమంతుడి పాత్ర నాకో సవాల్



'ఈ రోజు ఇలా ఉన్నామంటే కారణం భగవంతుడు. దైవకృప వల్లే సృష్టి నడుస్తున్నదని ప్రగాఢంగా నమ్ముతా. 'రామాయణ'లో హనుమంతుడిగా మీ ముందుకు రాబోతున్నా. ఒక నటుడిగా నాకిది సవాల్.' అని సన్నీడియోల్ అన్నారు. బాలీవుడ్ నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ 'రామాయణ' చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. నితేష్ తివారీ దర్శకుడు. రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి సీతారాములుగా నటిస్తున్న ఈ పౌరాణిక హిందీ చిత్రంలో యశ్ రావణుడిగా కనిపించనున్నారు. ఆంజనేయుడి పాత్రను సన్నీడియోల్ పోషిస్తున్నారు. తాజాగా ఈ పాత్ర గురించి ఓ ఇంటర్వ్యూలో సన్నీ మాట్లాడారు. 'నాకు స్వతహాగా ఈ తరహా పాత్రలు ఇష్టం. ఎందుకంటే సరదాగా ఉంటాయి. తేలిగ్గా జనాల్లోకి వెళ్లిపోతాయి. ఇప్పటివరకూ షూటింగ్‌లో అయితే పాల్గొనలేదు. అవతార్, ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్ చిత్రాల తరహాలో 'రామయాణ' చిత్రాన్ని నితేష్ రూపొందిస్తున్నారు. రీసెంట్‌గా ఈ సినిమాలోని నా పాత్రకు చెందిన డెమో చూపించారు. నిజంగా ఆశ్చర్యపోయా. హనుమంతుడి పాత్ర సామాన్యమైనది కాదు. దానికోసం ఎంతో జాగ్రత్తలు వహించాలి. నిష్టగా కూడా ఉండాలి. అందుకు తగ్గట్టుగా తయారవుతున్నా. కచ్చితంగా అందరికీ నచ్చే సినిమా అవుతుంది.' అని సన్నీడియోల్ తెలిపారు. కైకేయిగా లారాదత్తా, శూర్పనఖగా రకుల్ ప్రీత్‌సింగ్ నటిస్తున్నారు. రెండు భాగాలుగా సినిమా తెరకెక్కుతున్నది. తొలి పార్ట్ వచ్చే ఏడాది దీపావళికి, మలి పార్ట్ 2027 దీపావళికి విడుదలకానున్నాయి.



# ట్రీట్మెంట్ జరుగుతున్నా షూటింగ్‌కు..

టాలీవుడ్ ఇండస్ట్రీలో ఫస్ట్ మూవీతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది హీరోయిన్ పాయల్ రాజ్ పుత్. RX100 సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత ఆడపాదడపా చిత్రాల్లో నటించింది. ఇప్పటివరకు సరైన హిట్టు కోసం వెయిట్ చేస్తుంది పాయల్. ఇటీవలే మంగళవారం సినిమాతో మరోసారి నటిగా ప్రశంసలు అందుకుంది. కానీ ఈ బ్యూటీకి అంతగా ఆఫర్స్ మాత్రం రావడం లేదు. కానీ ఇటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ రెగ్యులర్ గా ఫోటోస్ షేర్ చేస్తుంటుంది. తాజాగా తన తండ్రి క్యాన్సర్ బారిన పడ్డారంటూ ఇన్ స్టాలో ఎమోషనల్ పోస్ట్ చేసింది. మంగళవారం (ఏప్రిల్ 8) నుంచే కీమోథెరపీ స్టార్ట్ చేసినట్లు చెప్పుకొచ్చింది. ఈ క్లిష్ట సమయంలో అందరి మద్దతు తనకు కావాలని కోరింది. పాయల్ రాజ్ పుత్ చేసిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరలవుతుండగా.. ఆమెకు ధైర్యం చెబుతున్నారు ఫ్యాన్స్. 'అందరికీ నమస్కారం... మా నాన్న ఈ మధ్యే అన్నవాహిక క్యాన్సర్ బారిన పడ్డారు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందించాలని నిర్ణయించాం. ఈరోజే (ఏప్రిల్ 8) తొలి కీమోథెరపీ సెషన్ స్టార్ట్ చేశారు. రాబోయే కఠినమైన ప్రయాణాన్ని తలుచుకుంటే కాస్త భయంగా ఉంది. కానీ ఇది తప్పదు కదా.. మా నాన్న చాలా స్ట్రాంగ్.. కోలుకోవాలన్న పట్టుదలతో ఉన్నారు. ఈ సమయంలోనూ నేను పనిపై దృష్టి పెట్టాలని చెబుతున్నారు. ఈ సమయంలో మీ ప్రేమ, మద్దతు, పాజిటివ్ వైబ్స్ నాకు చాలా అవసరం. ఆయన కోలుకోవాలని కోరుకుంటున్నాం. క్యాన్సర్ పై పోరాడే క్రమంలో ప్రతి ఒక్కరి ఆశీర్వాదం కావాలి' అంటూ భావోద్వేగ పోస్ట్ చేస్తూ.. తన తండ్రి చికిత్స తీసుకుంటున్న ఫోటోను షేర్ చేసింది పాయల్ రాజ్ పుత్. పాయల్ రాజ్ పుత్ పోస్ట్ పై హీరోయిన్స్ సిమ్రత్ కౌర్, రాయ్ లక్ష్మి వంటి తారలు స్పందిస్తూ ఆమె తండ్రి త్వరగా కోలుకోవాలని కామెంట్స్ చేశారు. పాయల్ రాజ్ పుత్ కు ధైర్యం చెబుతూ కామెంట్స్ చేశారు అభిమానులు. ప్రస్తుతం పాయల్ రాజ్ పుత్ తెలుగుతోపాటు తమిళంలోనూ నటిస్తుంది.

# కుర్రకారును మెస్మరైజ్ చేసింది..

మానుషి చిల్లర్ ఈ అమ్మడు గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంత. తన బ్యూటీ తో ఎంతో మంది మదిని దోచుకున్న ఈ చిన్నది వెండితెరపైకి ఎంట్రీ ఇచ్చి తన నటనతో అందరినీ ఆకట్టుకుంటుంది. బాలీవుడ్ సామ్రాట్ మూవీతో సిల్వర్ స్క్రీన్ పైకి ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ మూవీ హిట్ అందుకోలేదు. అయినా కూడా ఈ అమ్మడుకు వరసగా అవకాశాలు తలుపుతట్టాయి. దీంతో వచ్చిన ప్రతి అవకాశాన్ని మిస్ చేసుకోకుండా సినిమాలు చేస్తూ వస్తున్నప్పటికీ, ఈ బ్యూటీకి ఒక్క హిట్ కూడా పడలేదు. దీంతో ఈ అమ్మడు గ్రాఫ్ కొద్ది కొద్దిగా తగ్గిపోయింది. టాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ తేజ్ సరసన ఆపరేషన్ వాలెంటైన్ సినిమాలో నటించి మెప్పించింది. కానీ ఈ మూవీ సైతం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయ్యింది. దీంతో తెలుగులో అంతగా అవకాశాలు రాలేదు ఈ చిన్నదానికి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ బ్యూటీ తాజాగా ఫొటోలను షేర్ చేసింది. అందులో ఈ బ్యూటీ చాలా అందంగా ఉంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.





# పవన్ కళ్యాణ్‌తో పాటు సింగపూర్‌కి బయలుదేరిన చిరంజీవి, సురేఖ

పవన్ కళ్యాణ్ పెద్ద కుమారుడు అకీరా నందన్ పుట్టిన రోజున చిన్న కుమారుడు మార్క్ శంకర్ అగ్ని ప్రమాదంలో గాయపడడం ఎంతో బాధించింది.సింగపూర్‌లోని ఒక స్కూల్‌లో జరిగిన ప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్, మెగా స్టార్ చిరంజీవి, సురేఖ వెంటనే సింగపూర్ బయలు దేరారు. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు పర్యటనలో ఉన్న పవన్ కళ్యాణ్.. అక్కడ కార్యక్రమాలను ముగించుకుని సింగపూర్ వెళ్లారు. నేటి తెల్లవారుజామున ఒంటిగంటకు సింగపూర్ బయలుదేరారు పవన్. ఈవిషయాన్ని ధ్రువీకరిస్తూ మెగా ఫ్యామిలీ పి.ఆర్. ఎయిర్ పోర్ట్ కు వస్తున్న వీడియోను విడుదల చేసింది.

నిన్న రాత్రే మీడియాముందు పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, వేసవి కేంప్ లో భాగంగా జరిగే చిన్న పిల్లల ఈవెంట్ లో నా భార్యకూడా ఉందని చెప్పారు. మార్క్ శంకర్‌ను చూసేందుకు పవన్ కళ్యాణ్‌తో పాటుగా చిరంజీవి, సురేఖ కూడా సింగపూర్‌కు బయల్దేరారు. మార్క్ శంకర్‌తో అక్కడ అన్నా లెజినోవా ఒక్కరే ఉండడంతో ఆమెకు తోడాగా, భరోసానిచ్చేందుకు సురేఖ కొణిదెల కూడా సింగపూర్ బయల్దేరారు.చిరంజీవి తన షూటింగ్‌లను క్యాన్సిల్ చేసుకొని సింగపూర్ వెళ్లారు. వారు తిరిగి ఎప్పుడు వస్తారు అన్నదానిపై క్లారిటీ లేదు. మార్క్ శంకర్ హెల్త్ అప్డేట్లను కూడా అక్కడి హాస్పిటల్ టీం బయటకు చెప్పడం లేదు. త్వరలోనే మార్క్ శంకర్ హెల్త్ అప్డేట్లను అధికారింగా విడుదల చేయనున్నట్టు సమాచారం..

అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్‌కు చేతులు, కాళ్లకు గాయాలుకాగా.. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లింది. వెంటనే స్కూల్ సిబ్బంది ఆస్పత్రికి తరలించగా, అక్కడ ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిలో చాలా మంది పిల్లలున్నారు. అందులో కొందరికి వీపు, కాలు, చేతులు కాలాయి. పొగవల్ల ఊపిరితిత్తుల్లో ఇబ్బంది ఏర్పడింది. దురదృష్టవశాత్తు మా పిల్లాడి పక్కనే ఉన్న చిన్నపాప చనిపోయింది. అందుకు నాకు చాలా బాధగా ఉందని పవన్ ప్రెస్ మీట్‌లో తెలియజేశారు. ఇక మార్క్ శంకర్ కోలుకోవాలని, పవన్ కళ్యాణ్ ధైర్యంగా ఉండాలి పీఎం నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, నారా లోకేష్, కేటీఆర్, బండి సంజయ్, వైఎస్ జగన్ వంటి వారంతా కూడా సోషల్ మీడియాలో పోస్ట్‌లు చేసిన సంగతి తెలిసిందే.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com